క్లుప్తంగా

వైభవంగా సీతారాముల కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితుడు

లింగాల : లింగాల మండల కేంద్రంలోని కోదండ రామస్వామి ఆలయం వార్షికోత్సవం శుక్రవారం జరిగింది.. ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణోత్సవాన్ని వేదపండితులు నేత్రపర్వంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వలంటీర్ల రాజీనామా



ఎంపీడీఓకు రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు

పులివెందుల రూరల్ : పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి గ్రామంలో సచివాలయంలో పనిచేస్తున్న ఐదుగురు వలంటీర్లు శుక్రవారం రాజీనామా పత్రాలను స్థానిక మండల సభాభవనంలో ఎంపీడీఓ దివాకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వలంటరీ వ్యవస్థ ద్వారా పనులు చేయించుకోవద్దని కోర్టుకు తెలపడంతో వలంటీర్లు స్పందించారు. తాము ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి వెంటే ఉంటామంటూ తన పదవులకు రాజీనామా చేశామన్నారు.

లింగాల మండలంలో..

లింగాల : లింగాల మండలంలో 19 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీఓ తేజోత్స్నకు అందజేశారు. కోమన్నూతల సచివాలయం నుంచి నలుగురు, పెద్దకుడాల ముగ్గురు, మురారిచింతలలో ఒకరు, ఇప్పట్లలో ఏడుగురు, వెలిదండ్ల సచివాలయంలో నలుగురు వలంటీర్లు రాజీనామా చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ విజయానికి కృషిచేస్తామని చెప్పారు.

సింహాద్రిపురం మండలంలో..

సింహాద్రిపురం : మండలంలోని వలంటీర్లు శుక్రవారం తమ పదవులకు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని ఎంపీడీఓ సల్మాన్ రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల కాలంలో జగనన్న తరపున ప్రజలకు సేవ చేశాం. వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడానికి కృషి చేస్తామన్నారు.

వేంపల్లె మండలంలో..

వేంపల్లె : స్థానిక రెండో సచివాలయం నుంచి ఐదుగురు వలంటీర్లు,7వ సచివాలయం నుంచి 15 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. శుక్రవారం రాజీనామా పత్రాలను మండలపరిషత్ అధికారికి సమర్పించారు.

కమలాపురం : మండల పరిధిలోని ఎర్రగుడిపాడు, పొడదుర్తి గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న 13 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. శుక్రవారం వారు స్థానిక ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని ఎంపీడీఓ జ్యోతికి తమ రాజీనామా పత్రాలను అందజేశారు.

వైఎస్సార్సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎస్వి సతీష్‌రెడ్డి, వైఎస్ అభిషేక్‌రెడ్డి

లింగాల : లింగాల మండలం రామాపురం, కామసముద్రం గ్రామాల్లో 10 కుటుంబాలు శుక్రవారం ఎస్వి సతీష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డిల ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీలో చేరారు. వైఎస్ అభిషేక్‌రెడ్డిలు వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రామాపురంలో దేవిరెడ్డి రాజారెడ్డి, దేవిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఉండెల లక్ష్మినారాయణరెడ్డి, ఉండెల సతీష్‌రెడ్డి, ఉండెల రామచంద్రారెడ్డి, ఉండెల మధుసూధన్‌రెడ్డి, కామసముద్రం గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యులు వైఎస్సార్సీపీలో చేరారు.

పోలీసుల కవాతు



వల్లూరు మండలంలో కేంద్ర బలగాలతో కలిసి కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

వల్లూరు : సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలీసులు అన్నారు. మండలంలోని క్రిటికల్ గ్రామాలైన అంబవరం, తోల్లగంగనపల్లె, నల్లపురెడ్డిపల్లె, థెరిసా నగర్, రామిరెడ్డి కొట్టాలు గ్రామాల్లో శుక్రవారం కేంద్ర సాయుధ బలగాలతో కలిసి స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణాన్ని కల్పించి ప్రజల్లో భయాందోళనలు పోగొట్టడమే లక్ష్యంగా పోలీసు శాఖ పని చేస్తోందని అన్నారు.

ప్రగతి విరిసె..

రూ.651.19 కోట్లు — పులివెందుల మోడల్‌టౌన్ అభివృద్ధి

రూ.50 కోట్లు — రహదారుల విస్తరణ, సుందరీకరణ పనులు

పులివెందుల మెరిసె..



అహోబిలాపురం ప్రభుత్వ పాఠశాల

పులివెందుల రూరల్ : పులివెందుల ప్రాంతం అభివృద్ధిపథంలో దూసుకెళ్తోంది. పాడా సహకారంతో పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు రూ.1786కోట్లతో ప్రభుత్వం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. పులివెందుల మోడల్‌టౌన్‌లో భాగంగా ప్రగతి పనులకు రూ.651.19కోట్ల నిధులు విడుదల చేసింది. పులివెందుల ప్రాంతంలోని ప్రధాన రహదారుల విస్తరణ, సుందరీకరణకు సంబంధించి రూ.50కోట్లతో పనులు చేట్టారు. అలాగే రూ.87.50కోట్లతో మల్టీఫ్లెక్స్ పనులు దాదాపు పూర్తయ్యాయి. రూ.17.03కోట్లతో మున్సిపల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేశారు. రూ.140.92 కోట్లతో జగనన్న మెగాహౌసింగ్ లే-అవుట్‌లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా పనులు చేపట్టారు. పులివెందుల మున్సిపాలిటీని చెత్తరహిత పట్టణంగా అభివృద్ధి చేసేందుకు రూ.25.43కోట్లతో ఆటోలు కొనుగోలు, జీటీఎస్ ఏర్పాటు చేశారు. రూ.14.50కోట్లతో ఆదర్శ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాన్ని ఏర్పాటు చేశారు. రూ.5.04కోట్లతో లండన్ తరహాలో పులివెందులలో సెంట్రల్ బోలేవార్డు ఏర్పాటు చేశారు. రూ.10.82కోట్లతో హిందూ, ముస్లిం, క్రైస్తవ శ్మశాన వాటికలను ఏర్పాటు చేశారు. రూ.39 కోట్లతో పులివెందుల పట్టణంలోని గరండాల్ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, రూ.65.99కోట్లతో పులివెందుల సమీపంలోని ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ సుందరీకరణ, రూ.14కోట్లతో శిల్పారామం పనులు, రూ.5.60కోట్లతో చిత్రావతి జలాశయం వద్ద టూరిజం ఏర్పాటు చేశారు.

విద్య, వైద్యానికి పెద్ద పీట

రూ.500 కోట్లతో పులివెందులలో మెడికల్ కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేశారు. అలాగే రూ.9.96 కోట్లతో అగ్రికల్చర్, హార్టికల్చర్ కళాశాలల ఏర్పాటు, రూ.25 కోట్లతో ఏపీకార్ల్ సమీపంలో స్వామి నారాయణ గురుకుల పాఠశాల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మహిళలకు ఉన్నత విద్య అందించే విధంగా పులివెందులలో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశారు. అధునాతన వసతులతో కూడిన బాలుర, బాలికల జూనియర్ కళాశాల, జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో లెక్చరర్ హాల్ కాంప్లెక్స్, ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. రూ.11కోట్లతో పులివెందుల ఏరియా ఆసుపత్రి ఆధునికీకరణ పనులు, రూ.16కోట్లతో రెండు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేశారు.

మౌలిక సదుపాయాలు

పులివెందుల మున్సిపాలిటీలో రూ.3.25కోట్లతో నూతన మున్సిపల్ కార్యాలయం, రూ.100కోట్లతో మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లో యూజీడీ పనులు, రూ.63కోట్ల పాడా నిధులతో సీసీరోడ్ల నిర్మాణాలు చేపట్టారు.

ఆలయాలు, పార్కులు..

పులివెందుల మోడల్ టౌన్‌లో భాగంగా పులివెందుల ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కోట్ల రూపాయల నిధులతో ఆలయాలు, పార్కులను అభివృద్ధి చేశారు. రూ.454 కోట్లతో శ్రీకృష్ణమందిరం, రూ.16.18కోట్లతో పులివెందుల సిటీ ఫారెస్టు ఏర్పాటు చేశారు.



వైఎస్సార్ టెర్మినల్ ఆర్టీసీ బస్టాండు

పరిశ్రమలు ఏర్పాటు

పులివెందుల నియోజకవర్గంలో మహిళలకు ఉపాధి కల్పించే లక్ష్యంగా ఆదిత్యాబిర్లా పరిశ్రమను సుమారు రూ.170కోట్లతో ఏర్పాటు చేశారు. మైనారీల సంక్షేమం కోసం పాడా నిధులు రూ.21.6కోట్లతో మసీదులు, షాదీఖానాలు, చర్చిల నిర్మాణాలు చేపట్టారు. అలాగే ఇమామ్‌లు, పాస్టర్లకు రూ.2.53 కోట్లతో గౌరవ వేతనం అందించడం జరిగింది.

క్రీడలు, నైపుణ్యాభివృద్ధి

పులివెందుల ప్రాంతంలోని గ్రామీణ క్రీడాకారులను అన్నివిధాలుగా తీర్చిదిద్దేందుకు.. 9రకాల క్రీడల్లో శిక్షణనిచ్చి నైపుణ్యం పెంపొందించేందుకు రూ.26.12 కోట్లతో వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్సు అకాడమి ఏర్పాటు చేశారు. రూ.20కోట్లతో జాతీయ ప్రమాణాలతో కూడిన క్రికెట్ స్టేడియం నిర్మాణ పనులు చేపట్టారు.రూ.32.8కోట్లతో పులివెందుల నైపుణ్యాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారు.



పులివెందుల రింగురోడ్డు



శ్రీకృష్ణ మందిరం



అర్బన్ పోలీస్‌స్టేషన్



పులివెందులలోని ఏపీకార్ల్



ఇంటిగ్రేటెడ్ హాస్టల్



పులివెందులలో వైఎస్సార్ సర్కిల్



గాంధీసర్కిల్



క్రీడా ప్రాంగణం

వైఎస్ జగన్ అంటేనే ప్రజలకు నమ్మకం



ఉలిమెల్లలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి



మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ఈసీ దినేష్‌రెడ్డి



నాగలగుట్టపల్లెలో ప్రచారం చేస్తున్న వైఎస్ కొండారెడ్డి



ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ ప్రమీలమ్మ

పులివెందుల టౌన్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంటే ప్రజలకు ఓ బలం.. ఓ నమ్మకమని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తనయుడు వైఎస్ కిరణ్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్‌లతో కలిసి మున్సిపాలిటీ పరిధిలోని ఉలిమెల్ల, పెద్దరంగాపురం గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి , పార్లమెంట్‌కు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డికి మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మేప్రసక్తి లేదని, జగన్‌కే జై కొడుతున్నారన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ ఇన్‌చార్జిలు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్లు చంద్రమోహన్, కోడిరమణ, రంగనాయకులు, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, ఉలిమెల్ల వైఎస్సార్సీపీ నాయకులు కొమెర హరినాథ్, తులసి రామిరెడ్డి, దేవిరెడ్డి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రఘునాథరెడ్డి, గోపాల్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ గంగన్న, శ్రీనివాసులరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పెద్దరంగాపురం నాయకులు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రాజుల భాస్కర్‌రెడ్డి, రాజుల పురుషోత్తంరెడ్డి, వెన్నపూస విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వివేకానందరెడ్డి, కాంట్రాక్టర్ వెన్నపూస ప్రతాప్‌రెడ్డి, సోషల్ మీడియా నాయకులు మహేశ్‌రెడ్డి, విద్యార్థి విభాగం నాయకులు రామలక్ష్మణ్‌రెడ్డి, గజ్జల వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

చక్రాయపేట : ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని, వైఎస్ జగన్, వైఎస్ అవినాష్ రెడ్డిలను గెలిపించాలని, మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని సురభి గ్రామం నాగలగుట్టపల్లె మెయిన్ రోడ్డుపై ఉన్న ప్రతి ఇంటివద్దకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లేయాలని కోరారు.చంద్రబాబుకు ఓట్లేస్తే అక్క చెల్లెమ్మలు, అవ్వాతాతలు, రైతన్నలను నిలువునా మోసం చేస్తాడని చెప్పారు. చంద్రబాబు నిర్వాకం వల్ల వృద్ధులు పింఛన్ల కోసం పడరాని పాట్లు పడుతున్నారని అన్నారు. ఈపరిస్థితి రాకుండా ఉండాలంటే, సంక్షేమ పథకాలు ఇంటివద్దకే రావాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాలని చెప్పారు.కార్యక్రమంలో జడ్పీటీసీ శివప్రసాదరెడ్డి,సర్పంచ్ శ్రీని వాసులు,సింగిల్ విండో అధ్యక్షుడు సురేష్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీ చలపతి యాదవ్, నాయకులు, సూర్యప్రసాదరెడ్డి, వెంకటరమణ, మోహన్, నాగరాజు, మనోహర్, రాజబాబు, గంగయ్య, నాగార్జునరెడ్డి, బీగాలనారాయణ తదితరులు పాల్గొన్నారు

ప్రజలకు మేలు చేయడమే జగన్‌కు తెలుసు

పులివెందుల టౌన్ : రాష్ట్ర ప్రజల మేలు చేయడమే జగన్‌కు తెలుసని, వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ వైఎస్ ప్రమీలమ్మ పేర్కొన్నారు. శుక్రవారం చిన్నకొండారెడ్డి కాలనీలో కోడలు శిల్పారెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గంగాలక్ష్మి, లక్ష్మిభార్గవి, మాజీ కౌన్సిలర్ అరుణ, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగాల : ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి, మాజీ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండలంలోని కామసముద్రం గ్రామంలో వారు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లుగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటర్లను తిరిగి వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పివి సుబ్బారెడ్డి, మండల వైఎస్సార్సీపీ నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు రామాంజులరెడ్డి, గ్రామ నాయకులు వెంకటనారాయణరెడ్డి, రామాంజులరెడ్డి, లింగారెడ్డి, మునీంద్ర, భానుప్రకాష్‌రెడ్డి, చంద్రారెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్ కిరణ్‌కుమార్‌రెడ్డి

వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలి..

వేముల : రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం పాటుపడుతున్న వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రముఖ వైద్యులు డా ఈసీ దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన వేములలో రెండవరోజు శుక్రవారం వైఎస్సార్సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ బయపురెడ్డి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, పీసీబీ డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డిలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఆదర్శ సీఎంగా నిలిచారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అమలు చేసి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని, ఓట్లు అభ్యర్థిస్తున్న ఓటర్లు జగన్‌కే ఓట్లు వేస్తామంటున్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, కోఆప్షన్ సభ్యులు మండి మాపీరా, వర్క్స్ బోర్డ్ డైరెక్టర్ గౌస్‌పీరా, వేల్పుల ఎంపీటీసీ బాబ్జాన్, మాజీ ఎంపీటీసీ రాధాకష్ణయ్య, డీసీసీ మాజీ ఉపాధ్యక్షులు ఆంజనేయులు, వైఎస్సార్సీపీ నాయకులు వెంకటనారాయణ, చలపతి, రాఘవరెడ్డి, మదార్సావలి, రామసుబ్బారెడ్డి, వెంకటరామిరెడ్డి, చలమారెడ్డి, గంగిరెడ్డి, డీలర్ గంగిరెడ్డి, పుల్లారెడ్డి, నాగభూషణం, నాగేష్, గంగాధర యాదవ్, గంగులయ్య, గంగాధర, వెంకటశివారెడ్డి, మాజీ సర్పంచ్ రాజన్న, ఉపసర్పంచ్ జర్మియా, డిష్ గోపాల్, రమేష్‌రెడ్డి, శూరుడు, గంగయ్య, రాములయ్య, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

వేంపల్లె : మంచి చేసే ప్రభుత్వానికి అండగా నిలవాలని వైఎస్సార్సీపీ నాయకులు యువరాజ్‌రెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలోని కాలేజీరోడ్డు, బిడాలమిట్టవీధి, తొట్టివీధి, పాతహాల్‌వీధి, కతిఫ్‌వీధి, ముల్లావీధి, పుల్లయ్యతోట, రాజాతోట, పులివెందుల రోడ్డు, తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసీ షబ్బీర్‌వల్లి, మాజీ ఎంపీపీ కొండయ్య, మాజీ సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి,తదితర వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజలకు మంచి చేసే నాయకుడు సీఎం జగన్

సింహాద్రిపురం : ప్రజలకు మంచి చేసే కైక నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్సీపీ ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, సీఎం వ్యక్తిగత కార్యదర్శి రవిశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం కంబల్లె, బికొత్తపల్లి, నక్కలపల్లె గ్రామంలో గడపగడపకు వెళ్లి వైఎస్సార్సీపీలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, సర్పంచ్‌లు బాలబయపురెడ్డి, రఘునాథరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, వెంకటనారాయణరెడ్డి, మల్లారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, కొండారెడ్డి, నాగిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, అస్మిత్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, సిద్ధార్థ రెడ్డి, వెలుగోటి చంద్రశేఖర్‌రెడ్డి, రాచమల్లు కృష్ణారెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, సహదేవరెడ్డి, రమణారెడ్డి, ఖలీల్, బాబ్జాన్, స్రవంతికుమార్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రామ్‌గోపాల్‌రెడ్డి, చలమారెడ్డి, జమాల్, హరికృష్ణ, మహేష్, జగన్, తదితరులు పాల్గొన్నారు.



మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి



సంక్షేమ కరపత్రాలను అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న సతీష్‌రెడ్డి



ప్రచారం చేస్తున్న యువరాజ్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి



ఓటు అభ్యర్థిస్తున్న గండ్లూరి వీరశివారెడ్డి